teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 165 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 12 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## టీ20 ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు ప్రారంభం

- భారత్‌లో రూ.100 నుంచే ధరలు
- తొలి దశలో 20 లక్షల టికెట్లు అందుబాటులోకి తెచ్చిన ఐసీసీ
- బుక్ మై షో వెబ్‌సైట్‌లో కొనుగోలుకు అవకాశం



07

## ఓట్ల దొంగతనంపై దేశవ్యాప్త సంతకాల సేకరణ

రాష్ట్రపతికి సమర్పించనున్న కాంగ్రెస్

బీజేపీ ఓట్ల దొంగతనం చేస్తోందని రాహుల్ గాంధీ పిలుపు

10 లక్షల సంతకాలు సేకరించి ఢిల్లీకి పంపించిన టీకాంగ్రెస్




02

## ఒకే గొడుగు కింద 1-12 తరగతి విద్య

తెలంగాణ పాఠశాల విద్యలో సమగ్ర మార్పులు

ఎస్సెస్సీ, ఇంటర్ బోర్డుల విలీనానికి సన్నాహాలు

విద్యాప్రమాణాల పర్యవేక్షణ కోసం స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ



02



# తెలంగాణలో చలి పులి పంజా

### ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గజగజా వణుకు

- గ్రామాల్లో ఉదయం పొగమంచు
- సాయంత్రం బయటికి రావడానికి జంకుతున్న జనం
- రానున్న రోజుల్లో 3 నుంచి 4 డిగ్రీలు తగ్గనున్న ఉష్ణోగ్రత
- రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరిక
- డిసెంబర్ 14 నుండి పొడి వాతావరణం ఉండే అవకాశం

2

తెలంగాణలో చలి పంజా విసురుతోంది. చలి తీవ్రత పెరగడంతో పలు ప్రాంతాల్లో ప్రజలు గజ గజా వణుకుతున్నారు. గ్రామాల్లో ఉదయం పొగమంచు కప్పబడి ఉంటుంది. అలాగే సాయంత్రం 5 దాటితే ఇంట్లో నుంచి బయటికి రావాలంటే ప్రజలు జంకుతున్నారు. అయితే, రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.



## రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి

డిసెంబర్ 20 వరకు గడువు

ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని సూచన

లేదంటే వచ్చే నెల కోటా నిలిపివేత

.. వివరాలు 2లో



## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సమీక్ష

బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఫామ్‌హౌస్‌లో భేటీ

కేటీఆర్, హరీశ్ రావు సహా ముఖ్య నేతలు హాజరు

.. వివరాలు 2లో


## పంచాయతీ ఎన్నికల్లో రికార్డు పోలింగ్ శాతం

మొదటి విడతలో 84.28% పోలింగ్ నమోదు

అత్యధిక పోలింగ్ యాదాద్రి భువనగిరి 92.88%

అత్యల్ప పోలింగ్ భద్రాద్రి కొత్తగూడెం 71.79%

3,834 సర్పంచ్, 27,628 వార్డు సభ్యులకు పోలింగ్



*తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం నమోదు అయింది. గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికల్లో 84.28 శాతం పోలింగ్ నమోదు అయినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అత్యధిక పోలింగ్ యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 92.88 శాతం నమోదు కాగా అత్యల్పంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 71.79 శాతం ఓట్లు పోలయ్యాయి. మొదటి విడతలో భాగంగా 3,834 సర్పంచ్, 27,628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 37,562 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.*



## మెస్సీ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి

- ఉప్పల్ స్టేడియంలో డిసెంబర్ 13న ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్
- మ్యాచ్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది: తెలంగాణ కాంగ్రెస్

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ గోట్ ఇండియా టూర్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ రానున్న విషయం తెలిసిందే. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్

మిగతా 6 లో

## ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదు

తెలంగాణ బీజేపీ ఎంపీలపై ప్రధాని మోడీ ఆగ్రహం

తెలంగాణలో పార్టీ వెనుక బడటంపై అసంతృప్తి వ్యక్తం



.. వివరాలు 2లో



## ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు షాక్

- పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగి పోవాలని ఆదేశం
- ఫిజికల్ టార్చర్ చేయకూడదని దర్యాప్తు బృందానికి సూచన


న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు ఊహించని షాక్ తగిలింది. నేడు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట బేషరుతగా

మిగతా 6 లో

## విమానాల ప్రయాణికులకు ఇండిగో ఊరట

- రూ. 10,000 ట్రావెల్ వోచర్లు
- విమాన అంతరాయాల వల్ల ప్రభావితమైన వారికి వోచర్లు
- రద్దు అయిన విమానాలకు రీఫండ్ల ప్రక్రియ ప్రారంభం


06



## అఖండ-2కు హైకోర్టు షాక్

- టికెట్ ధరల పెంపు సర్క్యులర్ రద్దు
- లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారించిన తెలంగాణ హైకోర్టు
- హోంశాఖ, నిర్మాతలకు నోటీసులు

06



## మంత్రి కొండా సురేఖకు కోర్టు షాక్

- పరువు నష్టం దావా కేసులో నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ
- కేటీఆర్ వేసిన కేసులో ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పు

06



# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క కుమారుడు సూర్య

ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

కాంగ్రెస్ అభ్యర్థి సపవాట్ ఇస్రాకు మద్దతు

గెలిస్తే మెరుగైన పాలన అందిస్తా : సపవాట్ ఇస్రా

పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం



వెంకటాపూర్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జరుగుతున్న రెండో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కుమారుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సూర్య గురువారం వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు.



## ప్రజా పాలనపై నమ్మకంతో గెలిపించండి:

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ బలపరచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి సపవాట్ ఇస్రాను గెలిపించాలని సూర్య గ్రామస్థులను కోరారు. ముఖ్యంగా, సపవాట్ ఇస్రా ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతి గ్రామంలోనూ ప్రజలు గమనిస్తున్నారు. ఆ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి, గ్రామంలోని ప్రతి వాడ, వాడకు అభివృద్ధి పనులు చేరుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు.

## ప్రచారంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ ప్రచార కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, యూత్ జిల్లా కోశాధికారి ఆకుతోట అన్వేష్, జిల్లా సెక్రటరీ ప్రాంజన్, మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, గ్రామ నాయకులు నక్క కార్తీక్, చిన్నల రాజు, అశోక్, రాజశేఖర్, శ్రీనివాస్, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### సర్పంచ్ అభ్యర్థి సపవాట్ ఇస్రా హామీ

ఈ సందర్భంగా కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సపవాట్ ఇస్రా మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో నేను గెలిస్తే, ఇంచెంచెర్వుపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో త్వరితగతిన పూర్తి చేస్తాను. యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను. ప్రజలకు మెరుగైన పాలన అందించి, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇస్తున్నాను.

# తెలంగాణలో చలి పులి పంజా



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 11(తీన్మార్ న్యూస్): తెలంగాణలో చలి పంజా విసురుతోంది. చలి తీవ్రత పెరగడంతో పలు ప్రాంతాల్లో ప్రజలు గజ గజా వణుకుతున్నారు. గ్రామాల్లో ఉదయం పొగమంచు కప్పబడి ఉంటుంది. అలాగే సాయంత్రం 5 దాటితే ఇంట్లో నుంచి బయటికి రావాలంటే ప్రజలు జంకుతున్నారు. అయితే, రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో తెలంగాణలో పలుచోట్ల అక్కడక్కడ కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల నుంచి 4 డిగ్రీల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపింది. నేడు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో చలి గాలులు వీచే అవకాశం ఉందని సూచించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. రేపు ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో చలి గాలులు వీచే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. డిసెంబర్ 14వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

# ఓట్ల దొంగతనంపై "దేశవ్యాప్త సంతకాల సేకరణ"




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): బీజేపీ ఎన్నికల కమిషన్ ద్వారా ఓట్ల దొంగతనం చేస్తోందని ఈ విషయాన్ని బహిర్గతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని దీనిపై దేశ వ్యాప్తంగా సంతకాల సేకరణ చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా గురువారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గ్రామ స్థాయిలో సంతకాల సేకరణ చేశారు. 10 లక్షల పై చిలుకు సంతకాల సేకరణ చేసి ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయానికి పంపించారు. దేశ వ్యాప్తంగా సేకరించిన సంతకాల సేకరణ పత్రాలని, 14వ తేదీన రాష్ట్రపతి ముర్ముకి అందజేసి ఎన్నికలు పారదర్శకంగా జరిగే విధంగా చూడాలని అభ్యర్థించనున్నారు. తెలంగాణలో సేకరించిన 10 లక్షల సంతకాల సేకరణ పత్రాలను ట్రక్కు ద్వారా ఢిల్లీకి పంపించారు.

# ఒకే గొడుగు కింద 1-12 తరగతి విద్య

హైదరాబాద్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యలో సమగ్ర మార్పులు తీసుకురావడానికి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యావంతులు, అధికారులతో చర్చించిన తర్వాత 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనిలో భాగంగా ఎస్సెస్సీ, ఇంటర్ బోర్డులను ఏకం చేసి, 1-12 తరగతి వరకు విద్యను పర్యవేక్షించేందుకు 'స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డ్' ను ఏర్పాటు చేయనుంది. ప్రైమరీ, సెకండరీ, హయ్యర్ సెకండరీ పాఠశాలలన్నీ ఇకపై ఈ కొత్త బోర్డు పరిధిలోకి రానున్నాయి. విద్యా ప్రమాణాలను పర్యవేక్షించడానికి, మెరుగుపరచడానికి మరో ముఖ్యమైన చర్యగా, 'స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ' ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యా నాణ్యతను పర్యవేక్షించడం ఈ టీజీఎస్ఎస్ఏ ప్రధాన బాధ్యతగా ఉంటుంది. విద్యా వ్యవస్థలో ఈ నిర్మాణాత్మక మార్పులను తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో ప్రభుత్వం పొందుపరిచింది.

# రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఆహారభద్రత కార్డులోని సభ్యులందరికీ ఈ కేవైసీ తప్పనిసరి చేసిన పౌర సరఫరాల శాఖ తాజాగా కొత్త సభ్యులపై దృష్టి సారించింది. కొత్త రేషన్‌కార్డుల మంజూరు, పాత కార్డులో కొత్తసభ్యుల ఆమోదం ప్రక్రియ కొనసాగుతున్నందున కొత్త సభ్యులు సైతం ఈ కేవైసీ చేసుకోవాలని ఆదేశించింది. రేషన్‌కార్డులో పేర్లున్న కుటుంబ సభ్యులందరూ దగ్గరలోని రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చౌకధరల దుకాణాల డీలర్లు సైతం రేషన్ కోటా డ్రా కోసం వస్తున్న లబ్ధిదారులకు ఈ కేవైసీ గురించి గుర్తు చేస్తున్నారు. వాస్తవంగా గత రెండేళ్లగా ఈ-కేవైసీ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికీ పలు మార్లు గడువు పెంచుకుంటూ వస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే డుబ్లికేట్, చనిపోయిన యూనిట్లు ఎరివేతకు గురికాగా, మిగిలిన వాటిలో దాదాపు 85 శాతం ఈ-కేవైసీ పూర్తయింది. ఈ నెల 20లోగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోకుంటే సదరు యూనిట్ల రేషన్ కోటా నిలిపివేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆధార్‌కు ఈ-పాస్ యంత్రానికి అనుసంధానం చేయడంతో బినామీ పేర్ల మీద బియ్యం తీసుకోకుండా అడ్డుకట్ట వేయడం సులభం అవుతుంది. దీనితో చౌకధరల దుకాణాల్లో బియ్యం పంపిణీ మరింత సమర్ధవంతంగా అమలు చేయవచ్చనే ఉద్దేశంతో ఈ-కేవైసీ నిబంధన తప్పనిసరి చేసినట్లు కనిపిస్తోంది.

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బీఆర్ఎస్ నేతలతో భేటీ అయ్యారు. గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హా స్‌లో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ సమావేశం అయ్యారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై చర్చించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు డీపీఆర్ విషయంలో కేంద్ర జలవనరుల సంఘం నిర్ణయంపై వీరు చర్చించినట్లు సమాచారం. అయితే సర్పంచ్ తొలి దశ ఎన్నికల వేళ కేసీఆర్ ఈ భేటీ నిర్వహించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తితగా మారింది.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ ఘనవిజయం



గణపురం, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గణపురం మండలం అల్లమాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికే పద్మమ్మ మురళీధర్ రెడ్డి 364 ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించడం జరిగింది. అల్లమాయపల్లి సర్పంచ్ కె పద్మమ్మ మురళీధర్ రెడ్డిలకు 364 ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన సందర్భంగా సర్పంచ్ కే పద్మమ్మకి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి వారికి శాలువాకప్పి ఘనంగా సన్మానించిన గణపురం మండలం అల్లమాయపల్లి గ్రామం ఇంచార్జ్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ గణపురం మండలం ఇన్చార్జులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ మాజీ కౌన్సిలర్ ఎస్.కె షఫీ తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి 34 ఓట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8 వార్డులకు 8 వార్డు మెంబర్లు కాంగ్రెస్ విజయం సాధించడం జరిగింది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు



ములుగు జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ములుగు జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ డి.ప్రశాంత్ కుమార్ గురువారం పరిశీలించారు. ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని బీరెల్లి, రంగాపూర్, గంగారం, కాటాపూర్, దామరవాయి, కామారం పోలింగ్ కేంద్రలతో పాటు, ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్, చిన్న బోయినపల్లి, శివాపూర్, తాళ్ళ గడ్డ, ఏకే ఘనపూర్, ముళ్ళకట్ట, రోహిర్, ఎక్కెల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ డి.ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సాగుతున్న పోలింగ్ సరళిని సమీక్షించి, పోలింగ్ స్థావరాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు

ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి వివాదాలు, అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రెండో విడత పోలింగ్ ప్రచార కార్యక్రమాలు నిషేధం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాల పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాలలో 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి. బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకుపై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# విజయవంతంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంగా జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే (5) మండలు గూడూరు, మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, గ్రామాల పరిధిలో ఎన్నికలు కొనసాగాయి. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, మండలాల ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్, పోలీస్, రెవెన్యూ, అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ఓటరులకు, ప్రజలకు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 78.65

## మొత్తం 60, 361 ఓట్లలో పోలైన ఓట్లు 47,472





ములుగు జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 78.65 శాతం నమోదు అయింది. గోవిందరావుపేట, ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 60, 361 ఓట్లు ఉండగా, 47,472 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.65 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం. గోవిందరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 20,402 మంది ఉండగా, 15,501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.98 శాతం నమోదు అయింది. ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలో మొత్తం ఓటర్లు 16,680 మంది ఉండగా, 13,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.50 శాతం నమోదు అయింది. ఏటూరు నాగారం మండలంలో మొత్తం ఓటర్లు 23,279 మంది ఉండగా, 18,043 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.51శాతం నమోదు అయింది.

# ఎన్హెచ్ 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు

## వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు సూచనలు : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): నేడు (12.12.2025) శుక్రవారం రేపు (13.12.2025) శనివారం ఉదయం 9.30 గంటల 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు జాతీయ రహదారి 163 మల్లంపల్లి వద్ద వంతెన మరమ్మత్తు కొరకు ట్రక్స్, లారీలు, బస్సులు వ్యాన్లు, వాహనాలను గూడెంపాడు వయా పరకాల రేగొండ గాంధీనగర్ జంగాలపల్లి ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని, వాహనదారులు సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి కెనాల్ బ్రిడ్జ్ వద్ద, పీఠాలతో పాటు అబట్‌మెంట్ %ూ%1 మరియు %ూ%2 పూర్తయ్యాయి. ప్రీకాస్ట్ గ్రిడర్‌ల ఏర్పాటును చేపట్టుటకు, గిర్డర్ లాంచింగ్‌లో భారీ క్రేన్‌లు మరియు పెద్ద రవాణా వాహనాలను మోహరించడంతో పాటు కాస్టింగ్ యార్డ్ నుండి బ్రిడ్జ్ సైట్‌కు గిర్డర్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని గూడెప్పాడ్ నుండి పర్కల్, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మీదుగా ట్రక్కులు, లారీలు, బస్సులు, వ్యాన్‌లతో సహా ట్రాఫిక్‌ను ఈ సమయాల్లో వాహనాలు మళ్లించేలా ఏర్పాటు చేసి పనులు సజావుగా జరిగేలా చూడాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అధికారులకు ఆదేశించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



రేగొండ, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ రేగొండలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, పోలింగ్ సిబ్బంది హాజరు, భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు భద్రంగా, నిష్పక్షపాత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



దామెర, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డు అభ్యర్థులను గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం దామెర మండలం తక్కళ్ళపాడ్ గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించామని, అధిక పెన్షన్, అన్ని సదుపాయాలు కల్పించామని, తెలంగాణ కోసం నిత్యం ఆలోచించే బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయి గోసపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అక్కంపేటలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. కాంగ్రెస్ మోసాలు చూడలేకనే ఆ పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరినవారిలో కడుదుల జనార్ధన్,కడుదుల సిద్దు, ఎరుకల కుమారస్వామి, ఎరుకల సాంబయ్య, ఎరుకల హేమంత్, ఎండి చాంద్ పాషా, ఎండి మైమూద్, రేగుల నాగరాజు(డీజే) లతో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): జిల్లాలో జరుగుతున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణపురం మండలంలో 8, రేగొండలో 12, కొత్తపల్లి గోరి మండలంలో 10, మొగుళ్లపల్లి మండలంలో 8 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ మరియు సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి, వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే, ఈ నాలుగు మండలాల్లో మొత్తం 36 మంది సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

### జిల్లాలో పోలింగ్ 83. 95% నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి




హనుమకొండ జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49 శాతం నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదవగా, ఎల్కతుర్తి మండలం లో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం. భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయింది. ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 27,621 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది. కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.



# పదో తరగతి పరీక్ష షెడ్యులు మార్చాలి

### వరంగల్ డిఈఓ ఆఫీస్ సూపర్డెంట్ సూపర్డెంట్ పిడిఎస్యు వినతి




వరంగల్ జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 10 తరగతి పరీక్షల షెడ్యూల్ మార్చాలని కోరుతూ వరంగల్ డీఈవో ఆఫీస్ సూపర్డెంట్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ. ఈనెల 8వ తారీఖున పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ను బోర్డ్ ఆఫ్ సెక్రెటరీ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా వచ్చే ఏడాది మార్చ్ 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని బోర్డు డైరెక్టర్ వి.పి శ్రీహరి షెడ్యూల్ రిలీజ్ చేశాడు. తెలంగాణ రాష్ట్రంలో 5.27 లక్షల మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు వీరందరూ కూడా పరీక్షలకు సిద్ధంగా ఉన్నారు. ఈ పరీక్షల షెడ్యూల్ ను పరిశీలిస్తే నెలకు పైగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీన్ని గమనిస్తే ఒక్కొక్క పరీక్షకు మధ్య 3 నుంచి 5 రోజులు సెలవులు వస్తున్నాయి. కనుక దీనివలన విద్యార్థులలో పరీక్షల పట్ల శ్రద్ధ తగ్గుతుంది మరియు కొంతమంది మంది విద్యార్థులలో మానసిక ఒత్తిడి, భయాందోళన పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. కనుక పాత పద్ధతి లాగె,ఒక్కో పరీక్షకు 1లేదా 2 రోజులు సెలవు ఉంటే సరిపోతుంది అన్నారు. కావున పరీక్షల షెడ్యూల్ సవారించి విడుదల చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. పి డి స్ యూ రాష్టా నాయకులు శ్రీకాంత్, జిల్లా నాయకులు ప్రకాష్, సికెందర్, రాజేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

### 87.33 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



జనగాం జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జిల్లాలోని గన్పూర్, చిల్పూర్ రఘునాథ్ పల్లి, జాఫర్గడ్, లింగాల గణపురం మండలంలో జరిగిన మొదటి విడుద ఎన్నికల సందర్భంగా 87.33 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలేత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతా వరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్




వరంగల్ జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, సక్రమంగా ముగిసిన తీరు గురించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల సౌకర్యాలు, పోలింగ్ బృందాల విధుల నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించి సంబంధిత సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ ఉన్నారు.

## జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 86.83

### మొత్తం1,10,487 ఓట్లలో పోలైన ఓట్లు 95,938



వరంగల్ జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 86.83 శాతం నమోదు అయింది. పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,10,487 ఓట్లు ఉండగా, 95,938 ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 86.83 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం. పర్వతగిరి మండలంలో మొత్తం ఓటర్లు 38,631 మంది ఉండగా, 33,449 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.59 శాతం నమోదు అయింది. రాయపర్తి మండలంలో మొత్తం ఓటర్లు 43,498 మంది ఉండగా, 38,200 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.34 శాతం నమోదు అయింది. వర్ధన్నపేట మండలంలో మొత్తం ఓటర్లు 28,358 మంది ఉండగా, 24,290 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.65 శాతం నమోదు అయింది.

## ఎన్నికల ప్రచారం భాగనగ్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### అభివృద్ధిని చూసి ఆకర్షితులై యువజన సంఘాలలో ఉత్సాహం



ములుగు, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి.అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామంలోని రాంనగర్ లో సర్పంచ్ అభ్యర్థి కూనూరు అశోక్ గౌడ్ గ్రామకమిటీ అధ్యక్షులు జగన్ ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు కాసర్ల రాజుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు అమలవుతున్న పథకాలను చూసి, ఆకర్షితులై వివిధ యువజన సంఘాల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన యూత్ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు శ్రీధర్, గుండ.మొగిలి, గట్ల.రాజయ్య, రాజిరెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివ కుమార్ నాయుడు గురువారం పరిశీలించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు చింతలపల్లి, దామెర, బావు పేట, కమలాపూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందికి పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, ఎంపీడీవోలు బాబు, విజయ్ కుమార్, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ప్రసాద్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



సూర్యాపేట, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వల్లభాపురం సర్పంచ్ అభ్యర్థి బాణోతు వెంకటినను ప్రజలంతా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, పిసిసి అధికార తినిధి మాజీ సర్పంచ్ ధారవత్ పద్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మొగదాల లక్ష్మణ్ గౌడ్, జీడిమెట్ల లక్ష్మయ్య, ధర్మయ్య,చెవుల ప్రకాష్, మొగదాల నాగరాజు, నాగార్జున,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం జిల్లా, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): రెండవ విడత పోలింగ్ కి సంబందించిన మండలాల్లో రేపు పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ ఎంపీడీవో ఆఫీస్, నర్మే ట్ట ఎంపీడీవో ఆఫీస్, తరిగొప్పుల లోని రైతు వేదిక, బచ్చన్నపేట ఎంపీడీవో ఆఫీస్ లో ఏర్పాటు చేసే ఈ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులు తమ ఓటు హక్కు ను వినియోగించు కోవచ్చున్నారు అలాగే మూడవ విడత ఎన్నికలకు సంబందించి ఈ నెల 15 న దేవరపుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని ఎంపీడీఓ ఆఫీసుల్లో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులకు సంబందించిన ఆర్డర్ కాపీ తో పాటు, ఓటర్ ఐడి కార్డు, ఫామ్ 14 ని తీసుకెళ్లి పోస్టల్ బ్యాలట్ కి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు


# అఖండ-2కు హైకోర్టు షాక్



హైదరాబాద్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తోన్న అఖండ-2 సినిమాకు మరో అనూహ్య షాక్ తగిలింది. అఖండ-2 సినిమాకు టికెట్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో శ్రీనివాస్ రెడ్డి అనే న్యాయవాది లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారించిన కోర్టు ప్రీమియర్ షో రేట్లు పెంపు జీవో సస్పెన్షన్ విధించింది. ప్రీమియర్ షోలతో పాటు టికెట్లు రేట్ల పెంపు సర్క్యులర్‌ను రద్దు చేసింది. తెలంగాణ హోంశాఖ, అఖండ-2 సినిమా నిర్మాతకు నోటీసులు జారీ చేసింది. అంతేకాదు తెలుగు ఫిల్మ్, టెలివిజన్, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. విచారణ ఈ రోజు జరగనుంది. కాగా, అఖండ-2 మూవీ వాస్తవానికి డిసెంబర్ 5న విడుదల కావలసి ఉంది. పలు కారణాల వలన వాయిదా పడింది. ఇక ఎట్టకేలకి డిసెంబర్ 12న రిలీజ్ చేయడానికి మేకర్స్ డిసైడయ్యారు. గురువారం రాత్రి ప్రీమియర్ షోలు నడపడానికి కూడా ఏర్పాట్లు చేశారు. చివరి నిమిషంలో హైకోర్టు షాకివ్వడంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ తొలి సర్పంచ్‌గా జవ్వాజి రమేష్

**స్థానిక ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపు**



కొత్తపల్లిగోరి, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కొత్తపల్లిగోరి మండలంలోని నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి కె. గ్రామ పంచాయతీకి మొట్టమొదటి సర్పంచ్‌గా జవ్వాజి రమేష్ ఘన విజయం సాధించారు. స్థానిక ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన జవ్వాజి రమేష్, తన సమీప ప్రత్యర్థులపై విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టించారు.

**ఎన్నికల ఫలితాల వివరాలు:**

జవ్వాజి రమేష్ (ఇండిపెండెంట్): 145 ఓట్లు
కాంగ్రెస్ అభ్యర్థి: 132 ఓట్లు
కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి: 9 ఓట్లు

ఈ సందర్భంగా, తనను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ పెద్దలకు, మహిళలకు, గ్రామ ప్రజలందరికీ జవ్వాజి రమేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన ఈ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రాష్ట్రపతి విడిది ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

**డిసెంబర్ 17 నుంచి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన**
**ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన సీఎస్**



హైదరాబాద్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజుల పాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సీఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్య శాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవడానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీ.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డీజీపీలు మహేష్ భగవత్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రతిపాదిస్తున్న విత్తన బిల్లు రైతన్నలకు నష్టం

**విత్తన బిల్లు డ్రాఫ్ట్‌పై బీఆర్ఎస్ అభ్యంతరం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



హైదరాబాద్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విత్తన బిల్లు డ్రాఫ్ట్‌ను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. కేంద్రం ప్రతిపాదిస్తున్న ఈ విత్తన బిల్లు వలన రైతన్నలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఈ బిల్లును పూర్తిగా ఆపివేసి, రైతన్నలతో, రైతు సంఘాలతో, నిపుణులతో, రాజకీయ పార్టీలతో చర్చ చేసిన అనంతరం ఈ బిల్లు అంశంపై ముందుకు పోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ బిల్లులో నకిలీ విత్తనాలను కట్టడి చేసే అంశంపై స్పష్టత లేదని, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతన్నలకు నిర్దిష్ట సమయంలోనే నష్టపరిహారం అందించే అంశంపై గ్యారంటీ లేదని కేటీఆర్ అన్నారు. దీంతో పాటు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా విత్తనాల ధరలను నిర్ణయించే విధంగా ఈ బిల్లులో నిబంధనలు ఉన్నాయని, గతంలా విత్తనాల ధరల నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకుండా పోతుందని కేటీఆర్ అన్నారు. నకిలీ విత్తనాల తయారీలో కంపెనీలను బాధ్యులను చేయకుండా, కేవలం అమ్మకదారులను బాధ్యత వహించేలా, కేవలం సప్లై చైన్‌పై నకిలీ విత్తనాల బాధ్యతను ఉంచేలా ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. మరోవైపు, నకిలీ విత్తనాలకు సంబంధించిన అంశంలో జాతీయ స్థాయిలో ఆయా కంపెనీలను బ్లాక్‌లిస్ట్ చేయడం, భారీ పెనాల్టీలు, కఠిన జైలు శిక్ష వంటి అంశాలకు ఇందులో పెద్దగా ఆస్కారం లేదని కేటీఆర్ అన్నారు. దీంతో పాటు సాంప్రదాయంగా రైతన్నలే విత్తనాలను తయారు చేసుకొని పండించుకునే వ్యవసాయ సాంప్రదాయాలు ఇప్పటికీ అనేక చోట్ల ఉన్నాయని, అయితే ఇలాంటి రైతన్నల సమూహానికి ఈ బిల్లులో ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వీటితో పాటు విదేశాల నుంచి నేరుగా ఆయా కంపెనీలు ఎలాంటి విత్తన ట్రయల్స్ లేకుండానే దేశంలో తమ విత్తనాలను అమ్ముకునే విధంగా సులభమైన నిబంధనలు ఉన్నాయని, వీటి వలన దేశీయ విత్తన భద్రత, విత్తన సార్వభౌమత్వం ప్రమాదంలో పడుతుందని కేటీఆర్ అన్నారు. ఈ అంశానికి సంబంధించి రాష్ట్రాలకు, రాష్ట్రంలోని వ్యవసాయ యూనివర్సిటీలకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండా చేశారని అన్నారు. దీంతో పాటు ఈ మొత్తం బిల్లు రాష్ట్రాల పరిధిలోని వ్యవసాయ రంగంలో కీలకమైన విత్తనాల అంశంపై కేంద్ర ఆధిపత్యానికి దారితీస్తుందని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలు సొంత చట్టాలు చేసుకుని ముందుకు పోయే అంశాన్ని బలహీనం చేస్తుందని కేటీఆర్ అన్నారు. అందుకే రైతే కేంద్రంగా ఉండే విత్తన బిల్లును రూపకల్పన చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఈ అంశంలో ఈజ్ ఆఫ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు ఆధిపత్యం అప్పగించే ప్రయత్నాలను పక్కన పెట్టాలని కేటీఆర్ తమ పార్టీ తరఫున ప్రతిపాదించిన సవరణల్లో పేర్కొన్నారు. దీంతో పాటు విత్తన సార్వభౌ మత్వం, దేశీయ బయోసేఫ్టీ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రాల అంశంపై కేంద్రానికి ఆధిపత్యం ఇవ్వకుండా రూపకల్పన చేయాలని ఈ బిల్లుకు సవరణలు ప్రతిపాదించారు. దీంతో పాటు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతన్నలకు ఎకరానికి పండే పంటలో గరిష్ఠ ఉత్పత్తి మేరకు నష్టపరిహారం నిర్దిష్ట సమయంలో అందేలా కఠిన నిబంధనలు ఇందులో ఉంచాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కంపెనీల ప్రయోజనాల కోసం కాకుండా రైతన్నల ప్రయోజనాలకు, వ్యవసాయ సంక్షేమ అభివృద్ధికి ఉపయోగపడేలా అత్యంత పారదర్శకంగా, కఠినమైన నిబంధనలతో కూడిన విత్తన బిల్లును తీసుకురావాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. త్వరలోనే ఈ అంశంపై మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు ఎంపీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ తరఫున ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్రానికి మరిన్ని సూచనలు ఇస్తామని కేటీఆర్ తెలియజేశారు.

# విమానాల ప్రయాణికులకు ఇండిగో ఊరట

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తీవ్ర సంక్షోభం, గందరగోళం మధ్య విమానయాన సంస్థ ఇండిగో బాధిత ప్రయాణికుల స్వల్ప ఊరట నిచ్చింది. వరుస విమానాల రద్దు, ప్రయాణీకుల ఇక్కట్లు, డీజీసీఏ చీవాట్లు నేపథ్యంలో విమాన రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఇండిగో రూ. 10,000 విలువైన ట్రావెల్ వోచర్‌లను అందించనుంది. ఈ మేరకు గురువారం ఇండిగో ఒక ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్ 3, 4 మరియు 5 తేదీలలో విమాన అంతరాయాల వల్ల తీవ్రంగా ప్రభావితమైన ప్రయాణికులకు ఇండిగో రూ. 10,000 విలువైన ట్రావెల్ వోచర్‌లను అందిస్తామని ఎయిర్‌లైన్ తెలిపింది. విమాన ఆలస్యాలు, రద్దుల కారణంగా ప్రయాణికులకు ఎయిర్‌లైన్ చెల్లించాల్సిన వాపసులు, ప్రభుత్వం నిర్దేశించిన పరిహారానికి ఇండిగో ప్రకటించిన ఈ ఆఫర్ అదనం. రాబోయే 12 నెలల్లో ఇండిగోతో భవిష్యత్తులో చేసే ఏదైనా ప్రయాణానికి వోచర్‌లను రీడీమ్ చేసుకోవచ్చని తెలిపింది. రద్దు చేయబడిన అన్ని విమానాలకు రీఫండ్‌ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినట్లు ఇండిగో తెలిపింది. రీఫండ్‌లు ఇప్పుడు కస్టమర్ ఖాతాలో క్రెడిట్‌అయ్యాయనీ, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తున్నామని తెలిపింది. ట్రావెల్




ప్లాట్‌ఫామ్ భాగస్వాముల ద్వారా బుక్ చేసుకున్న టిక్కెట్ల రీఫండ్‌లు కూడా ప్రారంభమైనట్టు పేర్కొంది. మరోవైపు విమాన టికెట్ల చార్జీల రీఫండ్‌తోపాటు, ప్రస్తుత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, బయలుదేరే సమయం నుండి 24 గంటలలోపు విమానాలు రద్దు చేయబడిన వినియోగదారులకు, విమానం బ్లాక్ సమయం ఆధారంగా ఇండిగో రూ. 5,000 నుండి రూ. 10,000 వరకు పరిహారాన్ని అందిస్తుంది.ం

# పదే పదే వైరల్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారా? ఈ జాగ్రత్తలు తీసుకోండి.!

ఈ రోజుల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు ఒక సాధారణ సమస్యగా మారాయి. బలహీనత, జలుబు, జ్వరాలు లేదా తరచుగా వచ్చే అనారోగ్యాలు వాతావరణం వల్ల మాత్రమే సంభవించవు. మన అలవాట్లు, రోగనిరోధక శక్తి, పరిశుభ్రత లేకపోవడం కూడా ఎక్కువగా కారణమవుతాయి. వైద్యుల ప్రకారం, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వైరల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఇన్ఫెక్షన్‌లను నియంత్రించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఈ జాగ్రత్తలు తీసుకోండి**

మీ చేతులను తరచుగా కడుక్కోవడం వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. సబ్బు, నీరు అందుబాటులో లేకపోతే హ్యాండ్ శానిటైజర్‌ను ఉపయోగించండి.

టూత్ బ్రష్‌లు, తువ్వాళ్లు, రేజర్లు, చేతి రుమాలు లేదా నెయిల్ కట్టర్ వంటివి బ్యాక్టీరియా, వైరస్‌లకు ప్రధాన వనరులు. వాటిని ఎప్పుడూ పంచుకోకండి. మీ పిల్లలకు కూడా అదే నేర్పండి.

దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మీ నోటిని టిష్యూ పేపర్ లేదా మోచేయితో కప్పుకోండి. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని బాగా తగ్గిస్తుంది.

మీకు జలుబు, దగ్గు లేదా జ్వరం ఉంటే మాస్క్ ధరించడం వల్ల మిమ్మల్ని మాత్రమే కాకుండా ఇతరులను కూడా రక్షించవచ్చు. రద్దీగా ఉండే ప్రదేశాలలో కూడా మాస్క్‌లు ఉపయోగకరంగా ఉంటాయి.

ప్రయాణ సమయంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. శుభ్రమైన నీరు తాగండి. పచ్చి లేదా సరిగ్గా ఉడికించని మాంసం, చేపలను తినకండి. అవసరమైన



టీకాలు వేయించుకోండి.

సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతుంది. అధిక చక్కెర, ఉప్పు, వేయించిన ఆహార పదార్థాలను నివారించండి. తగినంత పండ్లు, కూరగాయలు, ప్రోటీన్, నీరు తాగడం చాలా అవసరం.

నిద్ర లేకపోవడం వల్ల రోగనిరోధక శక్తి బలహీనపడి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజుకు కనీసం 7 గంటలు నిద్ర అవసరం.

# చిన్న పిల్లల్లో డయాబెటిస్.. ప్రారంభ లక్షణాలు ఇవే!

డయాబెటిస్ అనేది అన్ని వయసుల వారిని ప్రభావితం చేసే వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం రోగుల సంఖ్య పెరుగుతోంది. వృద్ధులు మాత్రమే కాదు, చిన్నపిల్లలు కూడా వివిధ కారణాల వల్ల డయాబెటిస్‌ను ఎదుర్కొంటున్నారు. డయాబెటిస్ తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుంది. అందువల్ల, డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను తెలుసుకోవడం ముఖ్యం. కాబట్టి, పిల్లలలో ఏ లక్షణాలను గమనించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**అధిక దాహం:**

మధుమేహం ఉన్నవారికి తరచుగా అధిక దాహం వేస్తుంది. దీని వలన నీటి వినియోగం పెరుగుతుంది. మీ బిడ్డ ఎక్కువ నీరు తాగుతుంటే మీరు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు అంటున్నారు.

**అధిక మూత్ర విసర్జన:**

పిల్లల్లో మధుమేహం మరొక ముందస్తు హెచ్చరిక సంకేతం అధిక మూత్ర విసర్జన. ఈ లక్షణం కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండాలని నిపుణులు అంటున్నారు. ఈ స్థితిలో, గ్లూకోజ్ మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. ఇది క్రమంగా పిల్లలలో తీవ్రమైన నిర్జలీకరణానికి దారితీస్తుంది. ఇది చివరికి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

**అధిక ఆకలి:**

ఇది పిల్లలలో కనిపించే మరొక లక్షణం. వారి శరీరంలో గ్లూకోజ్ లేకపోవడం వల్ల ఆకలిగా అనిపించవచ్చు. వైద్యుల ప్రకారం, అధిక ఆకలి మంచిది కాదు. అందువల్ల, ఈ లక్షణం కనిపించినట్లయితే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.



**అస్పష్టమైన దృష్టి:**

పిల్లలలో అస్పష్టమైన దృష్టి మధుమేహం లక్షణం. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఇది సంభవిస్తుంది. దీని వలన కంటి లెన్స్ ఉబ్బిపోయి సరిగ్గా దృష్టి కేంద్రీకరించడం కష్టమవుతుంది.

**బరువు తగ్గడం:**

పిల్లల్లో డయాబెటిస్‌కు ఇది కూడా ఒక ప్రధాన లక్షణం. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు బరువు తగ్గడం చాలా ఆందోళన కలిగిస్తుందని నిపుణులు అంటున్నారు. పిల్లలకు ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండటం ఉత్తమం. ఇంకా, సమీపంలోని వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## మెస్సీ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే మ్యాచ్ వివరాలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ వేదికగా తెలిపింది. మెస్సీ వర్సెస్ సీఎం ఫుట్ బాల్ మ్యాచ్ మ్యాచ్ ప్రపంచ దృష్టిని ఆకర్శిస్తోందని తెలిపింది. ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగనుందని పేర్కొంది. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ సింగరేణి ఆర్‌ఆర్–9, అపర్ణ జట్ల మధ్య పోటీ ఉంటుందని తెలిపింది. సింగరేణి జట్టు తరపున సీఎం రేవంత్ రెడ్డి, అపర్ణ జట్టు తరపున మెస్సీ ప్రాతినిధ్యం వహిస్తారని స్పష్టం చేసింది. పిల్లల కోసం మెస్సీ ఒక ప్రత్యేక ఫుట్ బాల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నారని తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్‌లో పేర్కొంది. కాగా, మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదని, ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి మెస్సీ రాకపై గురువారం మీడియాతో మాట్లాడారు.

## ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదు

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీ ఎంపీలపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ఎంపీలతో మోడీ అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో బీజేపీ ఎంపీలు సరైన ప్రతిపక్షపాత్ర పోశించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్టీ ఎందుకు వెనుకబడిందని ప్రశ్నించారు. ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నా తెలంగాణలో వెనకబడటంపై అసంతృప్తి వ్యక్తం వ్యక్తం చేశారు. ఇకనైనా విబేధాలు వీడి ఉమ్మడిగా పనిచేయాలని హితవుపలికారు. రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగేలా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా అసదుద్దీన్ సోషల్ మీడియా టీమ్ యాక్టివ్‌గా పనిచేస్తోందని ఉదాహరించారు. ఎంపీల తీరు మారాలని డిజిటల్ వేదికల ద్వారా ప్రజలను ఆకట్టుకోవడంలో పార్టీ శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాలే ప్రజలకు చేరుకునే ప్రధాన వేదికలుగా మారాయని, అందువల్ల ఈ రంగంపై మరింత దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ నేతలకు సూచించారు. ఏపీలో చంద్రబాబు పాలన బాగుందని ప్రశంసలు కురిపించారు. అందుకే ఏపీకి పెట్టుబడులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. ఇదిలా ఉంటే తెలంగాణలో మొత్తం ఎనిమిదిమంది బీజేపీ ఎంపీలు ఉన్న సంగతి తెలిసిందే. అంటే రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌తో సమానంగా బీజేపీ ఎంపీలు ఉన్నారు.

## ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు “సుప్రీంకోర్టు షాక్”

మొదటి పేజీ తరువాయి

లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా ఆయనను ఫిజికల్ టార్చర్ చేయకూడాదని దర్యాప్తు బృందానికి సూచించింది. అయితే, కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తుకు ఏమాత్రం సహకరించడం లేదని సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు. కేసుతో ముడిపడి ఉన్న ఐఫోన్‌కు సంబంధించి క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డ్‌లను అన్నింటినీ రీసెట్ చేసి, సమాచారం ఇవ్వట్లేదని ఆయనపై అభియోగాలు మోపారు. దీంతో కేసులో అంతకు ముందు ఆయనకు ఇచ్చిన మధ్యంతర అరెస్ట్ నుంచి ఉపశమనాన్ని ఎత్తివేయాలని కోరుతూ సిట్ అధికారులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గురువారం ఆయన పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు కోర్టు నిందితుడు ప్రభాకర్ రావును నేడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## మంత్రి కొండా సురేఖకు కోర్టు షాక్

హైదరాబాద్, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): మంత్రి కొండా సురేఖకు ప్రజాప్రతినిధులు కోర్టు భారీ షాకిచ్చింది. కేటీఆర్ పరువు నష్టం దావా కేసులో నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. గురువారం సుదీర్ఘ విచారణల అనంతరం వారెంట్ జారీ చేసింది. ఫిబ్రవరి 5వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది. గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్□పై విమర్శలు చేసిన సందర్భంలో నాగచైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టిన అక్కినేని నాగార్జున, కేటీఆర్ ఇద్దరూ కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశారు. ఇటీవల నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ పశ్చాతాపం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో నాగార్జున తన పిటిషన్□ను ఉపసంహరించుకున్నారు. కేటీఆర్ వేసిన కేసును తాజాగా విచారించిన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

## టీ20 ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు ప్రారంభం




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 (తీన్మార్ న్యూస్): వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 7 నుంచి పొట్టి వరల్డ్ కప్ ప్రారంభంకానుంది. ఈ మెగా టోర్నీకి సంబంధించిన తొలి దశ టికెట్ల అమ్మకాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలి దశలో భాగంగా 20 లక్షల టికెట్లు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఐసీసీ తెలిపింది. బుక్ మై షో వెబ్‌సైట్‌లో టికెట్లను కొనుగోలు చేయొచ్చని వెల్లడించింది. ఈ పొట్టి ప్రపంచకప్‌కు మరింత అభిమానుల ఆదరణ పొందేందుకు అతి తక్కువ ధరల్లో టికెట్లు అందుబాటులో ఉండనున్నాయి. భారత్‌లో జరిగే కొన్ని మ్యాచ్‌ల టికెట్ల ధర రూ.100తోనే మొదలుకావడం గమనార్హం. ఫిబ్రవరి 9న కోల్‌కతాలో జరిగే బంగ్లా, ఇటలీ మ్యాచ్ టికెట్లు రూ.100తోనే ప్రారంభంకానున్నాయి. కొన్ని మ్యాచ్‌లకు రూ.150, రూ.300, రూ.750గా ఉన్నాయి. మరోవైపు, శ్రీలంకలో జరిగే కొన్ని మ్యాచ్‌ల టికెట్ల ధరలు ఎల్‌కేఆర్ 1,000(దాదాపు రూ.292) నుంచి ప్రారంభంకానున్నాయి. ఫిబ్రవరి 15ను శ్రీలంకలో జరిగే భారత్, పాక్ మ్యాచ్‌కు సంబంధించి టికెట్ లోయెస్ట్ ప్రైజ్ ఎల్‌కేఆర్ 2,500(దాదాపు రూ.730)గా ఉంది. సూపర్–8 రౌండ్‌లో కోల్‌కతాలో జరిగే ఓ మ్యాచ్‌కు సంబంధించి టికెట్ల ధర రూ.200తోనే ప్రారంభకానుండటం విశేషం. టీ20 ప్రపంచకప్‌పై మా దృష్టి స్పష్టంగా ఉంది. ప్రతి అభిమాని ఆర్థిక మార్గాలతో సంబంధం లేకుండా స్టేడియంలో ప్రపంచ స్థాయి మార్యూ క్రికెట్‌ను అనుభవాన్ని పొందాలి. లక్షలాది మందిని స్టేడియాలకు ఆహ్వానించడానికి రూ.100తోనే టికెట్లు మొదలుకానున్నాయి.’అని ఐసీసీ సీఈవో సంజోగ్ గుప్తా వెల్లడించారు. రెండో దశ టికెట్ల అమ్మకాలను త్వరలోనే ప్రారంభిస్తామని ఐసీసీ వెల్లడించింది.



# నేటి నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం

## భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం

యూఏఈ వేదికగా నేటిఅండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు. నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా షెడ్యూల్ ఏమిటో, దాయాది దేశంతో ఎప్పుడు తలపడుతుందో తెలుసుకుందాం. అండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు.టోర్నమెంట్ ప్రారంభం గ్రూప్ దశతో అవుతుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్... మలేషియా, యూఏఈలతో కలిసి గ్రూప్ Aలో ఉన్నాయి. గ్రూప్ Bలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ జట్లు ఉన్నాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్కోసారి ఆడుతుంది. ఆ తర్వాత రెండు గ్రూప్‌ల నుండి టాప్ 2 జట్లు సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నమెంట్ ఫైనల్ డిసెంబర్ 21న జరగనుంది.

**అండర్-19 ఆసియా కప్ కోసం భారత జట్టు (స్క్వాడ్)**

ఆయుష్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుండూ (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ ఏ. పటేల్, నమన్ పుష్పక్, డి. దీపేష్, హేనిల్ పటేల్, కిషన్ కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్, ఆరోన్ జార్జ్

# రోహిత్, విరాట్‌కు గంభీర్ ఆ క్రెడిట్ ఇవ్వలేదు

## మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శ



స్వదేశంలో సౌతాఫ్రికాతో భారత్ ఇటీవల వన్డే సిరీస్ నెగ్గడంలో స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించారు. రోహిత్ శర్మ మూడు మ్యాచ్?ల్లో రెండు హాఫ్ సెంచరీలతో మెరిస్తే, విరాట్ ఏకంగా రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ బాది సిరీస్?లో టాప్? స్కోరర్?గా నిలిచాడు. అలాంటిది సిరీస్ విజయం తర్వాత ప్రెస్?కాన్ఫరెన్స్?లో పాల్గొన్న హెడ్?కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఇద్దరి గురించి ప్రస్తావించలేదని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అలాగే గంభీర్ వాళ్లకు దక్కాల్సిన క్రెడిట్ ఇవ్వలేదని ఉతప్ప విమర్శించాడు. "సౌతాఫ్రికా వన్డే సిరీస్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి హెడ్ కోచ్? గౌతమ్ గంభీర్ క్రెడిట్ ఇవ్వడం నేనైతే చూడలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సిరీస్?లో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. తమ ఫామ్?పై వస్తున్న సందేహాలకు ఈ ప్రదర్శనతో చెక్ పెట్టి అందరి నోళ్లు మూయించారు. అలాగే తాము ఫామ్?లో ఉంటే టీమ్‌ఇండియాకు ఎంత చేయగలరో అంత చేసి చూపించారు. అలాంటిది గంభీర్ వాళ్ల గురించి మాట్లాడకపోవడం మాత్రం విచిత్రంగా ఉంది" అని ఉతప్ప తన యూట్యూబ్ ఛానెల్?లో పేర్కొన్నాడు. అయితే రోహిత్, విరాట్?కు హెడ్?కోచ్ గంభీర్?తో ఇప్పటికే విభేదాలు ఉన్నాయని ప్రచారం సాగుతున్న వేళ ఉతప్ప వ్యాఖ్యలు పుకార్లకు బలం చేకూరుస్తున్నాయి. 'నిజంగానే సీనియర్లు గంభీర్ పట్టించుకోవడం లేదా?' అన్న సందేహాలు క్రికెట్ అభిమానుల్లో కలుగుతున్నాయి. ఇక గతేడాది టీ20 వరల్డ్?కప్ నెగ్గిన అనంతరమే రో-కో పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే గంభీర్ ఒత్తిడి వల్లే ఈ ఇద్దరూ టెస్టులకు గుడ్? బై చెప్పారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ ఏడాది అక్టోబర్?లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఈ సిరీస్?లో హిట్‌మ్యాన్ 101 సగటుతో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో రోహిత్?కు ఈ సిరీస్?లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఇక ఇప్పటిదాకా రోహిత్ శర్మ 279 వన్డేల్లో 271 ఇన్నింగ్స్‌లలో 11,516 పరుగులు చేశాడు. ఇందులో వాటిలో 33 సెంచరీలు, 61 అర్ధ సెంచరీలు ఉన్నాయి.మరోవైపు, విరాట్ భారత్?లో ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సహా 302 పరుగులు సాధించి ఔరా అనిపించాడు. రాంచీలో 135 పరుగులు, రాయ్‌పుర్‌లో 102 పరుగులు, విశాఖపట్నంలో 65 పరుగులు చేశాడు. దీంతో విరాట్?కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఓవరాల్?గా విరాట్ 308 వన్డేల్లో 296 ఇన్నింగ్స్‌ల్లో 14,557 పరుగులు చేశాడు. ఇందులో 53 సెంచరీలు, 76 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# రెండో టీ20లో సఫారీల ఘనవిజయం

## డికాక్ మెరుపు ఇన్నింగ్స్ సమష్టిగా విఫలమైన టీమ్‌ఇండియా




ముల్లాన్‌పూర్: భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా తొలి పోరులో ఎదురైన ఓటమికి దక్షిణాఫ్రికా బదులు తీర్చుకుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆ జట్టు 51 పరుగుల తేడాతో మెన్ ఇన్ బ్లూను ఓడించి జయభేరి మోగించింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 214 పరుగుల రికార్డు ఛేదనలో టీమ్‌ఇండియా.. 19.1 ఓవర్లలో 162 రన్స్‌కే ఆలౌట్ అయింది. టాపార్డర్ విఫలమవగా తిలక్ వర్మ (34 బంతుల్లో 62, 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడినా అతడికి అండగా నిలిచేవారు లేకపోవడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90, 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత ఓవర్లలో 213/4 పరుగుల భారీ స్కోరుచేసింది. భారత పేసర్లు అర్ష్‌దీప్, బుమ్రా దారుణంగా విఫలమైనా వరుణ్ చక్రవర్తి (2/29) ఫర్వాలేదనిపించాడు. డికాక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. ఇరుజట్ల మధ్య మూడో టీ20 ఈనెల 14న ధర్మశాలలో జరుగుతుంది.

**డికాక్ దంచుడు**

ఇటీవలే పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన డికాక్.. టీ20ల్లో రెండు డకౌట్ల తర్వాత తన విలువను చాటే ఇన్నింగ్స్‌ను ఆడాడు. ఆరంభం నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన డికాక్ క్రీజులో ఉన్నంతసేపు సఫారీ స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. అర్ష్‌దీప్ వేసిన తొలి ఓవర్లోనే సిక్స్‌తో పరుగుల వేటను ఆరంభించిన డికాక్.. అతడితో పాటు బుమ్రాను టార్గెట్ చేశాడు. అర్ష్‌దీప్ 3వ ఓవర్లో 4,6తో 12 రన్స్ రాబట్టిన అతడు.. బుమ్రా ఓవర్లోనూ సిక్స్ కొట్టాడు. వరుణ్ తొలి బంతికే రీజా హెండ్రిక్స్ (8)ను ఔట్ చేసినా డికాక్ జోరు తగ్గలేదు. హార్దిక్ 9వ ఓవర్లో బౌండరీతో 26 బంతుల్లోనే అతడి హాఫ్ సెంచరీ పూర్తయింది.



11వ ఓవర్లో అర్ష్‌దీప్ ఏకంగా ఏడు వైడ్లు వేయడంతో పాటు మొత్తంగా 18 రన్స్ ఇచ్చాడు. మార్క్‌్మ (29).. వం-ణ్ 12వ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టినా ఆఖరి బంతికి అక్షర్ పటేల్‌కు క్యాచ్ ఇచ్చాడు. శతకం దిశగా సాగుతున్న డికాక్‌ను వరుణ్ తన ఆఖరి బోల్తా కొట్టించాడు. బ్రెవిస్ (10)ను అక్షర్ పెవిలియన్‌కు పంపినా ఆఖర్లో ఫెరీరా (16 బంతుల్లో 30ని, 1 ఫోర్, 3 సిక్స్‌లు) మిల్లర్ (12 బంతుల్లో 20ని, 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడి సఫారీలకు భారీ స్కోరు కట్టబెట్టారు.

**తిలక్ పోరాడినా..**


ఛేదనలో భారత టాపార్డర్ మరోసారి నిరాశపరిచింది. మొదటి 4 ఓవర్లలోనే మూడు కీలక వికెట్లను కోల్పోయి ఛేదనను మరింత కష్టతరం చేసుకుంది. గిల్ తానెదుర్కొన్న తొలి బంతికే డకౌట్ అవగా కెప్టెన్ సూర్య (5) చెత్త ఫామ్‌ను కొనసాగించాడు. రెండు సిక్సర్లు కొట్టిన అభిషేక్ (17)దీ అదేబాట! బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన అక్షర్ పటేల్ (21) సైతం ఆకట్టుకోలేకపోయాడు. 32 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చిన తిలక్.. ఆరంభంలో దూకుడుగా ఆడి 27 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తిచేశాడు. హార్దిక్ (21) వేగంగా ఆడలేకపోయినా జితేశ్ (27), తిలక్ పోరాడారు. అయితే ఆఖరి 3 ఓవర్లలో 72 రన్స్ కావాల్సి ఉండటంతో ఛేదన కష్టమేనని తేలిపోయింది. వేగంగా ఆడే క్రమంలో జితేశ్ నిష్క్రమించడంతో భారత ఓటమి ఖరారైంది.

**సంక్షిప్త స్కోర్లు**

దక్షిణాఫ్రికా: 20 ఓవర్లలో 213/4 (డికాక్ 90, ఫెరీరా 30, వరుణ్ 2/29, అక్షర్ 1/27)బీ భారత్: 19.1 ఓవర్లలో 162 (తిలక్ 62, జితేశ్ 27, బార్ట్‌మన్ 4/24, యాన్సెన్


# భారత ఆటగాళ్లు విదేశాలలో తప్పుడు పనులు చేస్తారు

## జడేజా సతీమణి సంచలన ఆరోపణలు!



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా తన ప్రకటనల కారణంగా తరచుగా వార్తల్లో నిలుస్తుంటారు. గుజరాత్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. కొద్ది రోజుల క్రితమే ఆమె మంత్రివర్గంలో చేరి గుజరాత్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రివాబా చేసిన ఒక ప్రకటనపై సర్వత్రా చర్చ మొదలైంది. రివాబా జడేజా చేసిన ప్రకటన ప్రస్తుతం వైరలవుతోంది. ఈ ప్రకటనలో ఆమె భారత జట్టులోని ఇతర ఆటగాళ్లపై తీవ్రమైన ఆరోపణలు చేశారు.రివాబా జడేజా తన భర్త రవీంద్ర జడేజాను పొగుడుతూనే ఇతర భారత ఆటగాళ్లపై ఈ ఆరోపణలు చేశారు. భారత ఆటగాళ్లు విదేశాలకు వెళ్లినప్పుడు తప్పుడు పనులు చేస్తారని రివాబా జడేజా అభిప్రాయపడ్డారు. ఓ కార్యక్రమంలో వేదికపై మాట్లాడుతూ రివాబా ఇలా వ్యాఖ్యానించారు. "నా భర్త లండన్, దుబాయ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలకు ఆడటానికి వెళ్లవలసి వస్తుంది. అయినప్పటికీ ఇప్పటివరకు ఆయన ఎప్పుడూ వ్యసనానికి లోను కాలేదు. ఎందుకంటే ఆయన తన బాధ్యతను అర్థం చేసుకుంటారు." అని అన్నారు.రివాబా జడేజా తన మాటలను కొనసాగిస్తూ, తన భర్తకు అలాంటి తప్పుడు పనులు చేయడానికి ఎటువంటి ఆటంకాలు లేవని కూడా పేర్కొన్నారు. ఆయన కూడా కావాలంటే చేయగలరని, కానీ ఆయన తన బాధ్యతలను బాగా అర్థం చేసుకున్నందున చేయరని స్పష్టం చేశారు. ఐపీఎల్ 2026లో రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడనున్నారు. గత సీజన్‌లో ఆయన చెన్నై సూపర్ కింగ్స్ లో భాగమై ఉన్నారు. అయితే వేలానికి ముందు ఫ్రాంచైజీ ఆయనను రాజస్థాన్‌తో ట్రేడ్ చేసుకుంది. సంజు శాంసన్‌కు బదులుగా రాజస్థాన్‌కు జడేజా, శామ్ కరన్ లభించారు. జడేజా 2008లో రాజస్థాన్ తరపునే ఐపీఎల్‌లో అరంగేట్రం చేశారు. ఇప్పుడు ఆయన మరోసారి ఆ జట్టు తరపున ఆడనున్నారు.

# ఐపీఎల్ వేలంలో తొలిసారి శ్రేయాస్ అయ్యర్..




ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న ఈ వేలంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసు కోనుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తొలిసారిగా వేలంపాటలో పాల్గొననున్నాడు. సాధారణంగా జట్టు యజమానులు, కోచ్‌లు వేలంలో పాల్గొంటారు. కానీ, ఈసారి కెప్టెన్ అయ్యర్ స్వయంగా వేలం టేబుల్ వద్ద కనిపించనున్నాడు.పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఈ వేలానికి దూరంగా ఉండనున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌కు కామెంటేటర్‌గా రికీ పాంటింగ్ వ్యవహరిస్తున్నాడు. ఈ బిజీ షెడ్యూల్ కారణంగా ఆయన అబుదాబికి రాలేకపోతున్నాడు. అందుకే, జట్టు బాధ్యతలను సమన్వయం చేసుకునేందుకు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వేలంలో పాల్గొననున్నాడు. మరోవైపు, శ్రేయాస్ అయ్యర్ ప్రస్తుతం గాయం కారణంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుండగా క్యాచ్ పట్టే క్రమంలో అతని పక్కటెముకలకు గాయమైంది. దీనికి శస్త్రచికిత్స కూడా జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్న అయ్యర్, జనవరి 2026లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్ ద్వారా మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఖాళీ సమయం ఉండటం వల్ల ఆయన వేలానికి హాజరవుతున్నాడు.పంజాబ్ కింగ్స్ జట్టు ఇప్పటికే సమతుల్యంగా ఉంది. ఈ మినీ వేలంలో వారు కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్దగా కొనుగోళ్లు లేకపోవడంతో కోచ్ లేకుండానే, కెప్టెన్, ఇతర సిబ్బందితో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని పంజాబ్ యాజమాన్యం భావిస్తోంది.గతంలో రిషబ్ పంత్ కూడా ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఇలాగే వేలంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఇప్పుడు అయ్యర్ కూడా అదే బాటలో నడుస్తూ, తన జట్టు కూర్పులో కీలక పాత్ర పోషించనున్నాడు.

# అఖండ-2 నుంచి శివశివ సాంగ్ విడుదల

## నేడు థియేటర్లలలో విడులకు సిద్ధం.. శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బోయపాటి



మరికొన్ని గంటల్లో 'అఖండ 2'తో థియేటర్‌లలో సందడి చేసేందుకు బాలకృష్ణ సిద్ధమయ్యారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 12న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులోని 'శివ శివ..' అంటూ సాగే ఎమోషనల్ ఆడియో సాంగ్‌ను విడుదల చేసింది. ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి లిరిక్స్ రాయగా.. కనకవ్వ, శ్రుతి రంజనీ ఆలపించారు. ప్రస్తుతం తెలుగు సినీ ప్రేక్షకులంతా ఏ సినిమా కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'అఖండ 2: తాండవం' చిత్రం డిసెంబర్ 5న విడుదల కావలసి ఉన్నా పలు కారణాల వలన వాయిదా పడింది. ఇక ఎట్టకేలకి డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. బాలకృష్ణ- బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ సీక్వెల్‌కు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. విడుదల వాయిదా పడినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్ మాత్రం రెండింతలు పెరిగింది. తాజాగా తెరుచుకున్న లిమిటెడ్ బుకింగ్స్‌తోనే అఖండ 2 ఏ రేంజ్‌లో ర్యాంపేజ్ చేస్తుందో స్పష్టమైంది. అనకాపల్లి నుంచి అమెరికా వరకు..ఎక్కడ చూసినా బాలయ్య సినిమాకే భారీ డిమాండ్. తెలుగు స్టేట్స్‌లో ఇంకా అన్ని షోలు ఓపెన్ కాకపోయినా, బుక్ మై షోలో లక్షల్లో టికెట్లు అమ్ముడైపోతున్నాయి.ఈ హడావిడి చూస్తుంటే ఆడియెన్స్‌లో ఉన్న మ్యాడ్నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకముందే అఖండ 2 భారీ టికెట్ సేల్ సాధించింది. పూర్తి బుకింగ్స్ ఓపెన్ చేయగానే రికార్డు ఓపెనింగ్స్ పక్కానే అని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామాలో సంయుక్తా మీనన్ హీరోయిన్ కాగా, హర్షాలీ మల్హోత్రా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటించారు. థమన్ సంగీతం అందించారు. 14 రీల్స్ ప్లస్ నిర్మించిన ఈ చిత్రం బంపర్ హిట్ కొట్టడం ఖాయమే అంటున్నారు. 'అఖండ' లానే ఈ సీక్వెల్ కూడా థియేటర్లలో ఓ తాండవమే సృష్టించబోతోందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను, సంగీత దర్శకుడు తమన్.. శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. సంబంధిత వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

# చిన్మయి మార్ఫింగ్ ఫోటోతో ట్రోల్

## గట్టిగా రిప్లై ఇస్తూనే ..పోలీసులకు ఫిర్యాదు



సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దాడులకు సింగర్ చిన్మయి శ్రీపాద మరోసారి గట్టి సమాధానం ఇచ్చారు. మహిళల హక్కులు, భద్రత వంటి అంశాలపై గళమెత్తే చిన్మయి తరచూ ట్రోలింగ్‌కు గురయ్యే విషయం తెలిసిందే. అయితే ప్రతిసారి ధైర్యంగా స్పందిస్తూ, ట్రోలర్లను ఎదుర్కొనే తీరుతో ఆమె పలుమార్లు ప్రశంసలు పొందారు. తాజాగా ఆమెపై మార్ఫింగ్ ఫోటోలతో దాడి చేసిన వ్యక్తులపై చిన్మయి ఘాటుగా స్పందించి వీడియోను షేర్ చేశారు. చిన్మయి తన మార్ఫింగ్ చేసిన ఫోటోను, దాన్ని షేర్ చేసిన అకౌంట్ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేస్తూ, వెంటనే పోలీసులకు కంప్లయింట్ చేసినట్లు తెలిపారు. గత 8-10 వారాలుగా కొంతమంది డబ్బులు తీసుకుని తనను, తన కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని వీడియోలో పేర్కొన్నారు. ఈరోజు నాకు మార్ఫ్ చేసిన ఫోటో పంపించారు. వెంటనే పోలీసులకు ట్యాగ్ చేశాను. చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో ముఖ్యం కాదు. కానీ ఇలాంటి వ్యక్తులు అమ్మాయిలను, వారి కుటుంబాలను వేధించకుండా ఉండేందుకు ఈ వీడియో చేస్తున్నాను' అని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ రిలీజ్ సమయంలో చిన్మయి, ఆమె భర్త రాహుల్ రవీంద్రన్‌పై నెటిజన్లు తీవ్ర విమర్శలు, అసభ్య కామెంట్లు చేశారు. రాహుల్ ..మంగళసూత్రం గురించి మాట్లాడిన పాత వీడియోను బయటకు తీసి, దారుణమైన పదజాలంతో దూషించారు. ఈ సందర్భంలో చిన్మయి మహిళల భద్రతపై వ్యాఖ్యానించడంతో మరింతగా ట్రోలింగ్ జరిగింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఎక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇప్పుడు షేర్ చేసిన తాజా వీడియోలో కూడా చిన్మయి కొంతమంది నెటిజన్ల పేర్లు ప్రస్తావిస్తూ, 'పుట్టిన పిల్లలు చనిపోవాలని కోరుకునే ఇటువంటి అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చి పెళ్లి చేయాలా?' అంటూ ప్రశ్నించారు. మార్ఫింగ్ ఫోటోలు వచ్చినప్పుడు భయపడకుండా, వెంటనే తమ కుటుంబ సభ్యులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు.చిన్మయి షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# ప్రగ్యా హాట్ ట్రీట్

ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రీఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

# ఓటిటిలోకి వచ్చేసిన '12ఏ రైల్వే కాలనీ'

అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో విడుదలై పెద్దగా ఆడియన్స్‌ను ఆకట్టుకోలేకపోయింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్న నరేష్ ఈ సినిమా ద్వారా విభిన్నమైన ప్రయోగం చేశాడు. నాని కసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించగా, కథను ప్రముఖ రచయిత, దర్శకుడు పొలిమేర అందించారు. టీజర్, ట్రైలర్ విడుదలైనప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అల్లరి నరేష్ కామెడీ హీరో ఇమేజ్ నుంచి బయటకు వచ్చి సీరియస్ హారర్ జానర్‌లో అడుగుపెడుతుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత మాత్రం మిశ్రమ స్పందన వచ్చింది. కథనం రొటీన్‌గా ఉందని, హారర్ ఎలిమెంట్స్ కూడా పెద్దగా కనెక్ట్ కాలేదని ప్రేక్షకులు పేర్కొన్నారు. దీంతో చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపడంలో విఫలమైంది. బాక్సాఫీస్ కలెక్షన్లు ఆశించిన స్థాయికి చేరకపోవడంతో మేకర్స్ పెద్దగా గ్యాప్ లేకుండా ఈ సినిమాను ఓటిటీలోకి తీసుకువచ్చారు. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమాకు ఓటిటీ హక్కులు దక్కించుకుంది.



# నాలుగు పతకాలతో గట్టి సమాధానం



టాలీవుడ్‌లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్‌లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించు కుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితం లో మాత్రం అసలు సిసలైన నిలుస్తోంది.కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్‌తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్‌పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్‌లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్‌పై, వయసుపై, వర్కౌట్‌పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ప్రగతి మౌనంగా ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె, ట్రోలర్స్‌కు ఘాటు సమాధానం ఇచ్చింది. కానీ ట్రోలర్స్‌కి నేను సాధించిన ఈ పతకాలే అసలైన సమాధానం.'అంతేకాక, తన విజయాన్ని ఇండస్ట్రీకి చెందిన అందరు మహిళలకు అంకితం చేస్తున్నాను అని తెలిపింది. ఆమె మాటలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463